RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 253 పేజీలు - 08 శనివారం 08 ఆగస్టు 2026


## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## 10న 'సాగర్'లో వరుణయాగం

● తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం ● పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహిం చాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణ ంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నా రు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు

మిగతా2లో...



## తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

ఒంటరి పోరాటంతోనూ అధికారం సాధిస్తాం

బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 7:** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు.

మిగతా2లో...



## చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

● చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు ● బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నిర్ణయం

● కేంద్రమంత్రి పీయూష్ గోయల్

**తొలి అక్షరం/జైపూర్,ఆగస్టు 7:** దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల

మిగతా2లో...



## అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

- కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 7:** అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై

మిగతా2లో...

## చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- పీపుల్స్ ప్లాజాలో చేనేత ప్రదర్శన ప్రారంభం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి




## మనం నాటే మొక్క... భవిష్యత్ తరాలకు మేలు

చేనేత వస్త్రాలు వినియోగించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో మేలు




## రైతులు ఆందోళన చెందొద్దు

- కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించి తీరుతాం : మంత్రి (జూపల్లి కృష్ణారావు




## నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

చార్జ్‌షీట్‌లో సీబీఐ స్పష్టం 20 వేల పేజీల ఆధారాలు

ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించినట్టు వెల్లడి

ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు




## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

● గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు ● ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక ● లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 7:** హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్

మిగతా2లో...



## నేతన్న కడుపు కొడుతున్న కాంగ్రెస్ సర్కారు

బీజేపీ నిర్ణయాలతో చేనేత రంగానికి తీవ్ర అన్యాయం

5 శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

చేనేత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 7 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నల కడుపు కొడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నేతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ హయాంలో అమలైన

మిగతా2లో...

# తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

**● ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిఎం గోపాల్ రెడ్డి , ఏజిఎం బాల పరమేశ్వరావు**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 7:** తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు అమ్మవారు, పోతురాజుల వేషధారణలో. వచ్చి నృత్య ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి ఎం. గోపాల్ రెడ్డి, ఏ జి ఎం . బాల పరమేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన తెలంగాణ ఆచార, వ్యవహారాలు, సాంప్రదాయాలు తెలపడమే గాక ఈ బోనాల పండుగను ఎందుకు జరుపుకుంటారో దాని యొక్క విశిష్టత గురించి వివరించి బాల బాలికల్లో మన పండుగలు, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమానికి ఈ చాంప్స్ కో.ఆర్డినేటర్ లక్ష్మీభవాని , ఈ- కిడ్జ్ కో-ఆర్డినేటర్ నూర్ , ఈ చాంప్స్ వి పి. సరిత, ఈ -కిడ్జ్ వి పి షాహీన్ ,పి ఈ టి నరేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా బోనాల ఉత్సవాలు





**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 7:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను చౌటుప్పల్‌లోని ట్రినిటీ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ అని విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కేవీపీ కృష్ణారావు, సమన్వయకర్తలు భార్గవి, స్వరూప, పూజా రెడ్డి, ఉపాధ్యాయులు కరుణ, మౌనిక, జ్యోతి, అరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బోనాల ఉత్సవాలకు మరింత శోభను తీసుకొచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగష్టు 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆరు డి ఏ లను ప్రకటించి, పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యు ఎస్ పి సి నెక్కొండ మండల శాఖ తరపున నెక్కొండ మండలంలోని నెక్కొండ, వెంకటాపూర్, సూరిపల్లి, వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేయడం జరిగినది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి నాయకులు పాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన పెండింగ్లో ఉన్న 6 డిఏలను వెంటనే మంజూరు చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకుని వెంటనే పిఆర్సిని 50% ఫిట్మెంట్తో అమలు చేయాలని, 2003లో అపాయింట్ అయిన ఉద్యోగస్తులు అందరికీ ఒపీఎస్ ను అమలు చేయాలని, అలాగే 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగస్తులకు పెన్షన్ గ్రాడ్యుటి ఇవ్వాలని, తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, హాస్పిటల్లో వెంటనే చికిత్సలు అందించాలని, ఉపాధ్యాయులు నిలువ చేసుకున్న జిపిఎఫ్ అమౌంట్ ను అప్లై చేసుకున్న వారందరికీ వెంటనే విడుదల చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు జిపిఎఫ్ పెన్షన్ గ్రాడ్యుటలు వెంటనే అందించాలని కోరారు. జాను నాయక్, బాలాజీ నాయక్, కృష్ణ, సత్యనారాయణ,కుమారస్వామి, సధాకర్, గౌతమి, రేణుక, సంధ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా లయన్స్ క్లబ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ సేవా కార్యక్రమాలు



**జన్మదినం సందర్భంగా అల్పాహార వితరణ, గోదాణా, మొక్కల నాటే కార్యక్రమాలు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 7:** సమాజ సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. క్లబ్ ఉపాధ్యక్షుడు లయన్ బుదారపు శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని, క్లబ్ అధ్యక్షుడు లయన్ వనం మోహన్ అధ్యక్షతన శుక్రవారం ఈ కార్యక్రమాలను చేపట్టారు. జన్మదిన వేడుకలను అర్థవంతంగా, సమాజానికి ఉపయోగపడే రీతిలో నిర్వహించడంలో భాగంగా తొలుత స్థానిక ప్రజలకు, పేదలకు ఉచితంగా అల్పాహారాన్ని వితరణ చేశారు. అనంతరం తొర్రూర్‌లోని శ్రీ వేణుగోపాల స్వామి గోశాలను సందర్శించి, గోవుల సంరక్షణార్థం తమ వంతు సహాయంగా ఒక క్వింటాల్ గోవు దాణాను (గోదాణా) అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు స్థానిక భావన ఋషి పద్మశాలి స్థలంలో మొక్కలను నాటి హరితహారానికి తమవంతు మద్దతు తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని రక్షించి మహావృక్షాలుగా పెంచే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని క్లబ్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ వనం మోహన్ మాట్లాడుతూ "వ్యక్తిగత ఆనందాలకే పరిమితం కాకుండా, జన్మదినం వేళ సమాజానికి, గోవులకు, పర్యావరణానికి మేలు చేసేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం" అని కొనియాడారు. లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ ఎల్లప్పుడూ ఇటువంటి సామాజిక బాధ్యతాయుత కార్యక్రమాల్లో ముందుంటుందని, మున్ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొని లయన్ బుదారపు శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సహకార పతాక ఆవిష్కరణ

**బడుగు మోహన్ బాబు సహకార సంఘం అధ్యక్షులు చౌటుప్పల్**

**ముఖ్య అతిథులుగా మోగుదాల పావని రమేష్ గౌడ్ పురపాలక చైర్మన్, గోశిక వినయ్ కుమార్ పురపాలక వైస్ చైర్మన్**



**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 7:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చౌటుప్పల్ చేనేత సహకార సంఘం భవనం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం 9:05 గంటలకు సంఘ అధ్యక్షులు శ్రీ బడుగు మోహన్ బాబు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గోశిక శ్రీకాంత్, కార్యదర్శి శ్రీ కాటబత్తిని భీమయ్య, కోశాధికారి శ్రీమతి బడుగు సావిత్రి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా చౌటుప్పల్ పురపాలక సంఘ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్, వైస్ చైర్మన్ శ్రీ గోశిక వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ చైర్మన్ శ్రీ బడుగు లక్ష్మయ్య, జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గుర్రం నరసింహ తదితర ప్రముఖులు హాజరై చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత రంగం అభివృద్ధికి సహకార సంఘాలు కీలక భూమిక పోషిస్తున్నాయని, చేనేత కళను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు, సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సమ్మిగౌడ్ నియామకం

**నాపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి జీవితాంతం రుణపడి ఉంటా**

**ఈ బాధ్యతను ప్రజాసేవకు సువర్ణావకాశంగా భావిస్తున్నా**

**పార్టీ బలోపేతమే లక్ష్యం.. కార్యకర్తలతో కలిసి విజయపథంలో ముందుకు సాగుతాం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 7:** కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సమ్మిగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్‌జీఎఫ్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం తనకు ఎంతో గొప్ప గౌరవమని, ఈ పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా స్వీకరిస్తున్నానని అన్నారు. తన నియామకానికి సహకరించి ప్రోత్సహించిన మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, ఉమా మురళీ నాయక్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిజాయితీతో, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆశయాలను చేరవేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతానని సమ్మిగౌడ్ తెలిపారు.

# సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మున్సిపల్ అభివృద్ధిపై సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే సమీక్ష**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** ప్రజలకు నాణ్యమైన మున్సిపల్ సేవలు అందించాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తమ తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై చర్చించిన సమావేశం పలు అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను ఆమోదించింది. మున్సిపల్ అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం...

**ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.100 కోట్ల నిధులు మంజూరు**

**ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటన**

**త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ**

**ఏదులాపురం మున్సిపాలిటీలో మార్నింగ్ వాక్ నిర్వహించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి**





తొలి అక్షరం/ఖమ్మం ,జిల్లా ప్రతినిధి: ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీలలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్‌తో కలిసి కాలినడకన కాలనీల్లో తిరుగుతూ మంత్రివర్యులు అభివృద్ధి పనులు, పారిశుధ్య పరిస్థితులు, ప్రజా మౌళిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను విలీనం చేసి ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తుమ్మ చెట్లు పెరగడం, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడం వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటి శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ తీగలకు సంబంధించిన సమస్యలను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. కొంతమంది ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కోసం వినతులు అందజేశారని, వాటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, ఈ నెలాఖరులోగా వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి పనిని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. సాయిగణేష్ నగర్ లో రోడ్డు వెంట ఉన్న టీ స్టాల్ లో కూర్చుని టీ త్రాగి అనంతరం ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. వర్షం పడుతున్న కాలి నడకన గొడుగు చేత పట్టుకుని తిరిగి పరిసరాలను పరిశీలిస్తూ కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీసీలకు పెద్దపీట..ఇనుగుర్తి అశోక్ గౌడ్, కేసముద్రం

**సమ్మయ్య గౌడ్‌లకు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవులు**

**ఇనుగుర్తి అశోక్ గౌడ్, కేసముద్రం సమ్మయ్య గౌడ్‌ల నియామకంపై బీసీ నాయకుల్లో హర్షాతిరేకం.**

**బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అభినందనీయం.**

**ఎమ్మెల్యే డా. మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఇనుగుర్తి మండల బీసీ అధ్యక్షుడు మర్ద హరికృష్ణ.**







తొలి అక్షరం/ఇనుగుర్తి ఆగస్టు 7: ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అశోక్ గౌడ్, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సమ్మయ్య గౌడ్‌లను నియమించడం పట్ల ఇనుగుర్తి మండల బీసీ అధ్యక్షుడు మర్ద హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాలకు చెందిన నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనే విషయాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తూ నాయకత్వ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులను గుర్తించి అవకాశం ఇవ్వడం వల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఈ నియామకాల కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ ముద్దుబిడ్డలకు రాజకీయంగా ఉన్నత స్థానాలు కల్పించడంలో వారి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు.

# ఈనెల 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: బొట్ల చక్రపాణి పిలుపు



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు నష్టం చేసే విధానాల నిరసిస్తూ ఈనెల 10న జరిగే దేశవ్యాప్త జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి కార్మికులకు రైతు వ్యవసాయ కూలీలకు పిలుపునిచ్చారు. పరకాల పట్టణంలో కార్మికులలో కరపత్రంతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను యజమానులకు కట్టు బానిసలు లాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టాన్ని ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం ద్వారా ఉపాధి కూలీల పొట్టన కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు నష్టం చేసే విధంగా ఇతర దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమ చేసుకోవడం ద్వారా ఇక్కడ ఉన్న రైతులు నష్టపోయే అవకాశం ఉందని అలాగే విద్యుత్ సంస్కరణ బిల్లు విత్తన చట్టం మూలంగా రైతంగం తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టికర్తలైన కార్మిక వ్యవసాయ కూలీలు రైతులకు నష్టం చేసే విధానాలను తిప్పి కొట్టడం కోసం జరుగుతున్న జైలుభరో కార్యక్రమంలో సకల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు మండల నాయకులు బొచ్చు ఆదాం,కృష్ణంరాజు, సాంబయ్య, కమల్,రాజు,మోహన్,రమేష్,ప్రమోద్ పాల్గొన్నారు

# వర్షాల కోసం కప్ప కావడిలో సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్



తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 7: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కప్ప కావడి కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొని కప్పపై నీళ్లు పోసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సాగు చేసిన పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయం లాభసాటిగా మారాలని ఆకాంక్షించారు. ప్రకృతి అనుగ్రహంతో చెరువులు, కుంటలు, బావులు నిండిపోవడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి గ్రామంలో నీటి సమస్యలు తొలగిపోవాలని ప్రార్థించారు. అలాగే అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. గ్రామ సంప్రదాయాలను, ఆచారాలను పరిరక్షిస్తూ మహిళలు నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్



తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 7: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేనేత ఉద్యమానికి విశిష్ట సేవలందించిన మహనీయుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ గారు చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రతి చేనేత వస్త్రం వెనుక ఒక నేతన్న కుటుంబం శ్రమ, నైపుణ్యం, కళాత్మకత దాగి ఉంటుందని తెలిపారు. నేటి యువత చేనేత వస్త్రాలను ఎక్కువగా వినియోగించడం ద్వారా నేతన్నలకు అండగా నిలవాలని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత సంక్షేమ పథకాలు ప్రతి నేతన్నకు చేరేలా చర్యలు తీసుకోవాలని, చేనేత రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాం ప్రసాద్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, కోశాధికారి మసరం యాదగిరి, గౌరవ సలహాదారు పిల్లలమర్రి అశోక్, జిల్లా బిక్షం, సభ్యులు పున్న రామకృష్ణ, గోశిక పాండు, బాష్పాల జగదీష్, లోక విష్ణు, గంజి రవి, ముత్యాలు, భారత్, రవితేజ, దొంత మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కాళేశ్వరంలో సర్వవర్గాల ఐక్య సంకల్పం




తొలి అక్షరం/మహాదేవపూర్,ఆగస్టు 7: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు నూతన విగ్రహ కమిటీని ఏర్పాటు చేశారు. దళిత రాష్ట్ర నాయకులు మంచినీళ్ల దుర్గయ్య ఆధ్వర్యంలో కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన విగ్రహ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు:లేతకారి రాజబాపు, రేవెల్లి నాగరాజుఅధ్యక్షుడు: చాకినారపు సమ్మయ్యఉపాధ్యక్షులు:శనిగరపు గణపతి, నాగుల సంతోష్, రేవెల్లి శ్రీనివాస్, రేవెల్లి రాకేష్, లేతకారి రమేష్, ఎస్.కే. హైదర్ప్రధాన కార్యదర్శి:కొల మహేష్కార్యదర్శులు:ఇనుముల సడవాలి, లేతకారి రవి, లేతకారి సాగర్, ఎస్.కే. దీన్, లేతకారి రాజశేఖర్కోశాధికారి:లేతకారి రవికార్యవర్గ సభ్యులు:అసంపల్లి సమ్మయ్య, శ్రీరాముల అనిల్, రేవెల్లి రాజబాపు, లేతకారి భాస్కర్, బెల్లంపల్లి రాజయ్య, లేతకారి అశోక్. అనంతరం కమిటీ సభ్యులు కాళేశ్వరం దేవస్థానం కమాన్ సమీపంలోని అంబేద్కర్ సంఘం జెండా గద్దె వద్ద ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని పరిశీలించి ప్రారంభ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల సహకారంతో విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేసి, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలిచేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నెపు రెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ సుదీర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ మెంగాని అశోక్, వార్డు సభ్యులు పానేం సంతోష్, బొల్లం రాజశేఖర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బంజరపల్లి గ్రామంలో ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 7: వరంగల్ నెక్కొండ మండలం పరిధిలోని బంజరు పల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు, అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వ్యక్తి, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి వీర అభిమాని, మాజీ వార్డు సభ్యులు తాళ్ళ సతీష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ మరియు సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు, సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు, భూక్యా తీర్నల్, యండి సర్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నాల స్వామి, బోడ రమేష్ మరియు వార్డు మెంబర్లు ఓర్రే మహేశ్వరి - రాజు, మంద ఉప్పస్వామి, బోడ స్వాతి - అనిల్ మరియు మాజీ వార్డు సభ్యులు తడుగుల సాంబరాజు అదేవిధంగా తాళ్ళ సురేష్, తడుగుల వీరస్వామి, జన్ను నాగరాజు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పెద్దవంగరలో బిజెపి ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' సన్నాహక సమావేశం



**తొలి అక్షరం/పెద్దవంగర ఆగస్టు 7:** భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా విజయంవంతం చేయడానికి శుక్రవారం పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జనగాం జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని రగిలించేలా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. మండలంలోని ప్రతీ కుటుంబానికి ఈ సంకల్పాన్ని చేరవేసేందుకు స్పష్టమైన కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. 'హర్ ఘర్ తిరంగా'ను జయప్రదం చేయడానికి కార్యకర్తలు ఉత్సాహంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, బిజెవైఎం జిల్లా నాయకులు మెరుగు సందీప్, మండల కార్యదర్శి శ్యామ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు అన్వేష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సాయి ప్రసన్న చారి, బూత్ అధ్యక్షులు హరీష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ... సిసి రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని వర్ధన్నపేట నియోజకవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. 1వ డివిజన్ లోని బాలాజీనగర్,శ్రీనివాస్ కాలనీ, ఆనందనగర్,పద్మావతినగర్, దుర్గకాలనిలోని 2 కోట్ల 65 లక్షల రోడ్లు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు,డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని,ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన డ్రైనేజీ,రోడ్ల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ కాలనీలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం అయితేనే పరిసరాలు పరిశుభ్రంగా,ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగులు వేస్తూ,సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్,జిల్లా కార్యదర్శి ఏరుకొండ శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మెన్ మెరుగు రాజేష్ గౌడ్,సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,గడ్డం శివరాం,పొన్నాల రఘు,గంట రాజిరెడ్డి,మూల తిరుపతిరెడ్డి,రవియాదవ్, ఐలయ్య,రమేష్,మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మగౌరవంగా జీవించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంగా జీవించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను రూపొందించింది అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65,66 డివిజన్లలోని మహిళలకు మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించామన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలు ఆత్మగౌరవంగా జీవించాలని ఇందిరమ్మ ఇండ్లను వారి పేరు మీద ఇవ్వడంతో పాటు రైస్ మిల్లులు,పెట్రోల్ బంకులు,మహిళా సమైక్యలకు బస్సులు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా మహిళలకు నాణ్యమైన చీరలు మంత్రి సీతక్క,మంత్రి సురేఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసి మహిళల కండ్లలో ఆనందం కనిపించే విధంగా అందిస్తున్నామని అన్నారు. హసన్ పర్తి మహిళలు ఎవరైనా ముందుకొస్తే పెట్రోల్ బంక్, రైస్ మిల్లు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి మహిళకు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రాజేశ్వర్,డిఎంసి రజిత రాణి,టీఎంసీ వెంకట్ రెడ్డి,సి ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక కార్యక్రమంలో రాజకీయ నేతలు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ,66వ డివిజన్ లోని మహిళలకు ఎర్రగట్టుగుట్ట కళ్యాణమండపంలో మెప్మా ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పేరుకే మహిళ కార్యక్రమం కానీ వేదికపై అధికార పార్టీకి చెందిన నేతలు ఆసీనులవడం పలు విమర్శలకు తావిస్తున్నది. ఎమ్మెల్యే సాక్షిగా అధికార పార్టీ నేతలు వేదికపై కూర్చొని దర్పం ప్రదర్శించడం ఏంటని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 65వ,66వ డివిజన్ లోని మహిళలకు 1వ డివిజన్ ఎర్రగట్టుగుట్ట కళ్యాణమండపంలో మెప్మా ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం ఏంటని 65వ,66వ డివిజన్ నాయకులు ఆశ్చర్యానికి లోనయ్యారు.

ఇండియన్ సిటిజన్స్
విధ్యార్థులు వీధుల్లో
విద్యావంతులు
ఆందోళ నల్లో
యువకులు అయోమయంలో
రేయింపగల్లు కష్టపడి
పుస్తకాలతో కుస్తీపట్టి
పస్తులతో పరుగులు పెట్టి
పరీక్షలకు వెళ్లితే
పేపరు లీకాయే
పరీక్షలు రద్దాయే
ఆశలు అడియాశలై
ఆగిన ఊపిరిలెన్నో
గుండెపగిలి నేల రాలిన
విద్యా కుసుమలెన్నో
కడుపుకోతకు గురై
సొమ్మసిల్లిన ప్రాణాలెన్నో
న్యాయం కోసం
సుప్రీం తలుపు తట్టితే
బుద్ధిలేని బొద్దింకలని
సంబోధించి సాగనంపే
సిజెఐ ఉద్దేశం ఏదైనా
ఒక ఉద్యమానికి ఊతమిచ్చింది
యువతరం మేల్కొంది
నవతరం నడుంకట్టింది
సిజెపిగా రూపొందింది
ఉచితాలు వద్దు
ఉద్యోగాలు ఇమ్మంటు
పతకాలు వద్దు
పని కల్పించమంటూ
జెన్ - జీ లు
జంగ్ సైరన్ ఊదింద్రు
పరాన్న జీవులం ఐనా...!
ఈదేశ పౌరులమే
కాక్రోచ్ లం ఐనా....!
ఈ దేశ వారసులమే
అంటూ......
గల్లిదాటని విధ్యార్థులు
డిల్లీ ఎరుగని యువకులు
జంతర్ మంతర్ను
జన సంద్రం చేసింద్రు
లాఠీలు విరిగినా
వీపులు చిరిగినా
తలలు పగిలిన
రక్తం చిందినా
కదలని యువత
జనకని జనత
యువత చేసే
యుద్ధాన్ని
నిర్భంధాలతో నిలువరించలేరు
భేటీ బచావో
భేటీ పడావో
అంటే భేటీలపై
లాఠీలు ఝులిపించడమేమో
మాకేమో హిందీ రాకపాయే
దాని మర్మం
తెలియక పాయే
ఉడుకు రక్తం ఉరకలేస్తే
ఆపడం మీ తరం
కాదని తెలుసుకొని
ఉడతా భక్తిగా
విద్యా కమిషనర్ ను
బదిలి చేస్తిరి
విద్యామంత్రికి మినహాయింపు ఇస్తిరి
మిడితల దండువలే
విద్యార్థిలోకం కదిలింది
నలుమూలలను ఏకంచేసింది
దేశ రాజధాని
బాట పట్టింది
పసికట్టిన ప్రభుత్వం
రాజీకొచ్చింది
రాజీనామా ఇచ్చింది
నాడు రైతుల విజయం
నేడు విద్యార్థుల
ఘన విజయం
ఇవి నేటి పోరాట ఫలితాలు
భావి యువతకు
నేర్పిన పోరు పాటవాలు

– మీ రఘు బూర ఇనుగుర్తి



# కాలజ్ఞాన కల్పవృక్షం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి

కాలాన్ని ముందే చదివిన మహాయోగి...
కలియుగానికి దివ్య మార్గం చూపిన జ్ఞానసింధు...
బ్రహ్మంగారి పలికిన ప్రతి మాట,
భవిష్యత్తుకు వెలిగించిన జ్యోతి.

అక్షరమే ఆయుధమై...
ఆధ్యాత్మికమే ఆయువు పట్టై...
కాలజ్ఞాన గ్రంథమనే అమృతాన్ని
లోకానికి అందించిన మహర్షి.

మహిమలు మాటల్లో చెప్పలేనివి...
కరుణకు కొలమానం లేనిది...
భక్తుని హృదయ పిలుపు వినగానే
అండగా నిలిచే దివ్య స్వరూపం.

ధర్మమే జీవన మార్గమని,
సత్యమే శాశ్వతమని బోధించిన సద్గురు...
జ్ఞాన దీపం వెలిగించి
అజ్ఞానాంధకారాన్ని తొలగించిన యోగీశ్వరుడు.

బ్రహ్మంగారి నామస్మరణ ఉన్న చోట
భక్తికి భయం ఉండదు...
ఆయన ఆశీస్సులు ఉన్న హృదయంలో
ఆత్మవిశ్వాసం ఎన్నటికీ తగ్గదు.

యుగాలు మారినా...
కాలం గడిచినా...
శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి
మహిమ, కాలజ్ఞానం, దివ్య సందేశం
భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా వెలుగుతూనే
ఉంటుంది.

– రచన: తాడూరి సంపత్
సీనియర్ జర్నలిస్ట్



# ప్రజాస్వామ్య స్ఫూర్తితో కృష్ణవేణి పాఠశాలలో స్కూల్ లీడర్ ఎన్నికలు

## హెడ్ బాయ్‌గా రియాజ్.. హెడ్ గర్ల్‌గా దీక్షిత ఎన్నిక

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన కృష్ణవేణి ఉన్నత పాఠశాల

## పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా అభినందనలు










**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** షాద్‌నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఉన్న కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ లీడర్ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే ఉద్దేశంతో ఈ ఎన్నికలను ప్రత్యక్ష ఓటింగ్ విధానంలో చేపట్టారు. పదో తరగతి విద్యార్థుల నుంచి హెడ్ గర్ల్ పదవికి సి. దీక్షిత, వేద, హాసిని, పవిత్ర, హెడ్ బాయ్ పదవికి ఎం.డి. రియాజ్, రెహాన్, సుప్రాంత్, యుగంధర్ శివప్రసాద్ పోటీ చేశారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎన్నుకున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం హెడ్ బాయ్‌గా ఎం.డి. రియాజ్, హెడ్ గర్ల్‌గా సి. దీక్షిత విజయం సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆదర్శ నాయకులుగా ఎదిగి విద్యలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి తమ తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహనతో పాటు నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, రఫీ, ఇమ్రాన్, శ్రీనివాస్, విజయ, సునీత, మానసతో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నపేట బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకరికంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ పాల్గొని వీరు ఇరువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం సహకారంతోటే మౌలిక వసతులు అనేది జరుగుతున్నది రాష్ట్ర ప్రభుత్వ నిధులు అనేది గ్రామపంచాయతీలకు ఇప్పటివరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు చర్యగా వర్ణిస్తూ మాట్లాడారు అనంతరం కార్యవర్గ సమావేశంలో క్రింది తీర్మానాలు ఆమోదించడం జరిగింది రామన్నపేట నియోజకవర్గం తిరిగి పునరుద్ధరించవలసిందిగా తీర్మానించడం జరిగింది. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్మాణం చేపట్టాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది ధర్మారెడ్డి పెల్లి పిలాయి పెల్లి కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది మండలంలో ఉన్న 24 గ్రామాలలో




పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీలని వెంటనే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ నుండి నీర్నాముల రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేసి ప్రజా రవాణా ని సులభతరం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు పోయే రోడ్లని మరమ్మత్తులు చేసి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య ఏళ్ల సంజీవరెడ్డి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్ షానగుండ భిక్షమాచారి జల లక్ష్మీనారాయణ రాపోలు స్వామి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ ఉపసర్పంచ్లు నల్ల మధుసూదన్ రెడ్డి మూడుదొడ్ల అనూష రమేష్ మిర్యాల రాజ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ బట్టే రమేష్ గజ్జల రాము కార్యదర్శులు బాత్క నరేష్ రేపాక లింగస్వామి వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన షాద్‌నగర్ ఇండో స్కూల్ విద్యార్థి అశ్విత్ కమ్మారి

- 150 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించిన అశ్విత్ కమ్మారి
- ఇండో స్కూల్ చైర్మన్ సాగర్ అభినందన






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** హనుమకొండ జంక్షన్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి దినోత్సవం1వ పిల్లల అథ్లెటిక్స్ మీట్‌లో షాద్‌నగర్ ఇండో స్కూల్ విద్యార్థి అశ్విత్ కమ్మారి విశేష ప్రతిభ కనబరిచాడు. 6 సంవత్సరాల లోపు బాలుర 150 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న 1వ తరగతి విద్యార్థి అశ్విత్ కమ్మారి మూడో స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అశ్విత్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పాఠశాల చైర్మన్ సాగర్ పేర్కొన్నారు. విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే అశ్విత్‌కు శిక్షణ అందించి పోటీలకు సిద్ధం చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు నారాయణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అశ్విత్ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# దుబ్బాక గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహణ

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** దుబ్బాక గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని, ప్రతి తల్లి తన బిడ్డకు మొదటి ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. అనంతరం సర్పంచ్ గట్టు నరసింహ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని పలు వీధులను





పరిశీలించారు. ఈ సందర్భంగా నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి, దోమల వ్యాప్తిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుండాల రమేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఆరోగ్య సూపర్వయిసర్ గోపాల్, అంగన్వాడీ సిబ్బంది గట్టు సరళ, ఏఎన్ఎం గౌఫియా, ఆశా కార్యకర్తలు లక్ష్మి, లత, వినోద, మంగమ్మ, రజిత, గణేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, తల్లులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** శారద నగర్ గోదావరిఖనికి చెందిన అజ్మీర జైతులాల్ అను ఆర్టీసీ డ్రైవర్ గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ 2025వ సంవత్సరంలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి మద్యానికి ధూమపానానికి బానిస అయి నిన్న రాత్రి సమయంలో వారి ఇంటిలో బెడ్ రూమ్ లో తన భార్య చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అతని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కే. అనుష తెలిపినారు

# చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా12వ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ఈ సందర్భంగా చేనేత కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించి, వారి సేవలను కొనియాడారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను సజీవంగా నిలబెట్టడంలో చేనేత కార్మికుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. చేనేత అనేది మన దేశ వారసత్వానికి ప్రతీక అని, చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినదైద రవీందర్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం సంఘానికి సొంత భవనం.. రూ.20 లక్షలతో నిర్మాణానికి శ్రీకారం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో బేడ బుడగ జంగం**

**సంఘం కల సాకారం**

**బేడ బుడగ జంగం సంఘానికి శాశ్వత వేదిక.. భవన నిర్మాణ పనుల ప్రారంభం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** షాద్‌నగర్ బేడ బుడగ జంగం సంఘం అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ సహకారంతో సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. షాద్యో. జకవర్గం ఆధ్యక్షులు తూర్పాటి వెంకటేష్, మండల అధ్యక్షుడు వానరాశి స్వామి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 20 లక్షల నిధులతో



చేపడుతున్న ఈ భవనం సంఘ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సొంత వేదిక అందుబాటులోకి రానుంది. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి సంఘం వినియోగంలోకి తీసుకొస్తామని నాయకులు తెలిపారు. సంఘం



అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్స పార్టీ మండలం అధ్యక్షులు సదుల అంజయ్య, సీనియర్ నాయకులు యాదయ్య, తూర్పాటి దశరథ, సదుల స్వామి, అనిల్ కుమార్, ఆనంద్, తదితరులు పాలొగొన్నారు.

# కాటం నరసింహ మృతి చాలా బాధాకరం

**ఎస్కే చాంద్ టీఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** తేదీ 07/08/2026 రోజున రామన్నపేట ఇటీవల అనారోగ్యంతో కాటం నరసింహ మరణించారు తన వంతు సహాయం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,ఖఖీ మైనార్టీ సెల్ కన్వీనర్,హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు అనంతరం అరకింటల్ బియ్యం, రూ 2500/బి రూపాయలు నగదు అందజేశారు, ప్రభుత్వం కాటం నరసింహ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, మల్లం సైదులు, కాటం రమేష్, కాటం నిర్మల, మరియు వారి కూతురు మమత తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో అంబరాన్నంటిన బోనాల సంబరాలు



**బోనాల వేడుకలతో**

**కళకళలాడిన ఢిల్లీ వరల్డ్ స్కూల్**

**తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ బోనాల వేడుకలు**

**తొలి అక్షరం/షాద్‌నగర్, ఆగస్టు 7:** షాద్‌నగర్‌లోని



ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ అలంకరణలతో కళకళలాడగా, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ నల్లాపురం అరుంధతి వెంకట్ రెడ్డి (శ్రీ నిధి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రంగారెడ్డి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అధ్యక్షురాలు) హాజరై వేడుకలను ప్రారంభించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యతపై ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బోనాల నృత్యం, యెల్లమ్మ నృత్యం, పోతురాజుల విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కళాప్రతిభకు అతిథులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు. ముఖ్య అతిథి అరుంధతి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో విద్యాసంస్థలు నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నాగతులసి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వెంకటకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆనందోత్సాహాల మధ్య బోనాల వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక సందర్శన




**తొలి అక్షరం/తల్లాడ, 07:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తల్లాడ నందు ఈరోజు పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏనుకూరు భాగ్యశ్రీ, ఏపీడీ చలపతి కల్లూరు ఋూూ విజయ లక్ష్మి,అదనపు పీడీ శిరీష , ఎంపీవో తల్లాడ హరికృష్ణ & ఏనుకూరు +ూూ నారాయణ , ఎస్‌బీఎం డీపీఎం అనూప్ , మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


# ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు భరోసా

**వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడి విధానం పై దృష్టి పెట్టాలి:జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, యూనిఫాం కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆగస్టు-7:** రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతులను నీటి అవసరం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి, వనమహోత్సవం, రేషన్ కార్డుల పంపిణీ, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం తో పంట మార్పిడి విధానాల వల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని, రైతులు ప్రత్యామ్నాయ సాగు విధానాలు పాటించేలా ప్రోత్సహించాలని తెలిపారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన పంట కుంటలు, బోర్ రీచార్జ్, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంచి వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి చౌక ధరల దుకాణం పరిధిలో కార్డుల సంఖ్య, లబ్ధిదారుల వివరాలు, పంపిణీ తేదీ, సమయం, వేదిక, డీలర్ల వివరాలతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి పంపిణీ కేంద్రానికి ఒక బాధ్యత గల అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సౌకర్యార్థం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తహసీల్దార్లు, పౌరసరఫరాల అధికారులు, వైద్యాధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ దరఖాస్తుల స్వీకరణలో కూడా ప్రజలు ఒకేచోట అధిక సంఖ్యలో చేరకుండా గ్రామపంచాయతీ




స్థాయిలో ప్రణాళికాబద్ధంగా దరఖాస్తులు స్వీకరించే విధానాన్ని అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, ఆయకట్టు సాగు, తాగునీటి అవసరాలపై కూడా సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని మేజర్, మీడియం, మైనర్ చెరువుల నీటి నిల్వలపై పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసి, అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలోని చెరువుల్లో నీటిని తాగునీరు, పశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు



చేసి నీటి వినియోగంపై ప్రజలకు స్పష్టమైన సందేశం అందించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వివరాలు తెలిపేందుకు గ్రామీణ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ రైతులకు పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ సాగు విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఆర్డీఏ శ్రీరాం, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మనోహర్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరాయిగుట్ట తండా గ్రామపంచాయతీలో మాజీ కార్యదర్శికి ఘన వీడ్కోలు నూతన కార్యదర్శికి ఆత్మీయ స్వాగతం

**ఏడేళ్ల సేవలకు ఘన సత్కారం.. స్వాతికి వీడ్కోలు, వంశీకృష్ణకు స్వాగతం**

**సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో కార్యదర్శుల సన్మాన కార్యక్రమం**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** ఫరూఖ్‌నగర్ మండలంలోని గిరాయిగుట్ట తండా గ్రామపంచాయతీలో మాజీ కార్యదర్శి శ్రీమతి స్వాతికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ, నూతన కార్యదర్శి వంశీకృష్ణకు ఆత్మీయ స్వాగతం పలికారు. సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా గిరాయిగుట్ట తండా గ్రామపంచా



యతీలో కార్యదర్శిగా సేవలందించిన శ్రీమతి స్వాతి రాష్ట్ర ప్రభుత్వ బదిలీ ఉత్తర్వుల మేరకు నందిగామ మండలం మోత్కులగూడ గ్రామపంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాభివృద్ధికి చేసిన సేవలను సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ప్రజాప్రతినిధులు కొనియాడారు. గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తూ పంచాయతీ అభివృద్ధిలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అనంతరం గిరాయిగుట్ట తండా గ్రామపంచాయతీకి నూతనంగా బదిలీపై వచ్చిన కార్యదర్శి వంశీకృష్ణకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, పవన్ కుమార్, సరిత నరేష్‌బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, పూజారి పెంటూ, పాఠశాల అధ్యాపకురాలు అనూష, గ్రామపంచాయతీ సిబ్బంది గోపాల్, తారమ్మ, రూకాలి, ముత్యాలి, సీనియర్ నాయకులు మంగులాల్, యువకులు సాయి, శ్రీను, ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రకాల చెత్తబుట్టల వినియోగంపై అవగాహన

**- ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్**






**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంబోగారం గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో నాలుగు రకాల చెత్తబుట్టల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చెత్తను వేరు చేసి, సరైన చెత్తబుట్టలో వేయడం అలవాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త తదితర వ్యర్థాలను వేరు చేయడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మరియు ఆరోగ్యకరంగా ఉంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు నేరటి మానస సురేష్ యాదవ్, మేడి ఆంజనేయులు, కనుక మల్లేష్, చిరగోని శిల్పా, నవీన్ యాదవ్, వనం అండాలు యాదగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ. సుధా, సంఘబంధం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గాదే హేమలత, వీవోఏ భోగ సంధ్య పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు కూనూరు మహేష్ గౌడ్, బైకాని మహేష్ యాదవ్, మేడి కృష్ణ, మేడి ముఖేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మన గ్రామం మన బాధ్యత చెత్తను వేరు చేద్దాండ బోగారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**అర్హులందరికీ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు**

**ఆగస్టు 15 నుంచి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆసరా పింఛన్లు**

**తిరుమలాయపాలెం మండలంలో**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, ఆగస్టు 07:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డి గూడెం గ్రామంలో రూ. 2.10 కోట్ల వ్యయంతో తిప్పారెడ్డిగూడెం నుండి రాకాసి తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవననిర్మాణానికి, పాతర్లపాడు గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, రాజారాం గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో రాజారాం నుండి తుమ్మగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తిప్పారెడ్డిగూడెం గ్రామ



అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 35.55 కోట్లు, హైదర్ సాయిపేట గ్రామానికి రూ. 37 కోట్లు, పాతర్లపాడు గ్రామానికి రూ. 29.25 కోట్లు,రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి అంతర్గత సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వంతెనలు, ఇతర మౌళిక వసతుల కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు. హైదర్ సాయిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా అందించిన శ్రీనుకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కానీ తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వాటి ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న పరిస్థితులను ఎవరూ మర్చిపోలేరని పేర్కొన్నారు. ప్రస్తుతం సన్నరకం వరికి కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో 4.5 లక్షల ఇండ్లు, రెండవ దశలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రొసీడింగ్స్‌తో పాటు ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులను కూడా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్మాణ పురోగతిని పరిశీలించి బిల్లుల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకతతో ఉచితంగా ప్రభుత్వం ఇళ్లను అందజేస్తుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కొత్త పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, సంక్షేమ పథకాల అమలులో అర్హతే ఏకైక ప్రామాణికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష చేసిన భువనగిరి ఎమ్మెల్యే

**తొలి అక్షరం/వలిగొండ ఆగష్టు 07:** భువనగిరి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో భువనగిరి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పురోగతిపై జిల్లా అధికారులతో కలిసి భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రూ. 485 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న భూనాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల పనుల పురోగతిపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా భూనాదిగాని కాలువకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రాజె క్టుల అమలులో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని, రైతులకు సకాలంలో సాగునీరు అందేలా ఇంజనీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే సాగునీటి ప్రాజెక్టుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రవీందర్, ఆర్డీవోలు శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ శేఖర్ రెడ్డి, ఎస్‌డీసీ శ్రీ జగన్నాథరావు, భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ శ్రీ శైలేందర్, శ్రీ ఖుర్షీద్, బీబీనగర్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్,వలిగొండ చైర్మన్ గరిసె రవి చందుపట్ల జ్ఞుఎం చైర్మన్ సతీష్ పవన్ ,ఐజు లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యేకు మెజార్టీ ఇచ్చినా.. నామినేటెడ్ పదవుల్లో అవుతాపురానికి దక్కని ప్రాధాన్యత

- మార్కెట్ కమిటీ, మండల స్థాయి పదవుల్లో చోటు లభించలేదని ప్రచారం
- ప్రాతినిధ్యం లేకపోతే గ్రామాభివృద్ధిపై ప్రభావం పడుతుందని స్థానికుల భావన

**తొలి అక్షరం/పెద్ద వంగర (ఆగస్టు 7):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల భర్తీ చేసిన మార్కెట్ కమిటీ మరియు మండల స్థాయి నామినేటెడ్ పదవుల కేటాయింపులో అవుతాపురం గ్రామానికి తగిన గుర్తింపు దక్కలేదేమోనన్న చర్చ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల్లో ఊపందుకుంది. ఇటీవల వెలువడిన పదవుల జాబితాలో తమ గ్రామానికి చెందిన నాయకులకు అవకాశం లభించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే విజయం కోసం అవుతాపురం గ్రామం నుంచి భారీ మెజార్టీని అందించి కీలక పాత్ర పోషించామని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. రాత్రింబవళ్లు పార్టీ బలోపేతానికి కృషి చేసిన గ్రామానికి నామినేటెడ్ పదవుల్లో సరైన ప్రాధాన్యత దక్కలేదేమోనని స్థానిక నాయకులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం నుంచి నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం లేకపోతే రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి రావాల్సిన నిధులు, సంక్షేమ పనులపై ప్రభావం పడుతుందేమోనని గ్రామస్తులు భావిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ తరఫున ప్రతినిధులు ఉంటేనే గ్రామ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేగంగా పరిష్కరించుకోవడానికి వీలవుతుందని, అలాంటి ప్రాతినిధ్యం తగ్గితే అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించి, అవుతాపురం గ్రామానికి రాబోయే ఇతర అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని, అర్హులైన నాయకులకు తగిన గుర్తింపునిచ్చి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవతో మోత్కులగూడ కుటుంబానికి రూ.87 వేల సీఎం రిలీఫ్ ఫండ్

**అనారోగ్య బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**నవీన్ రెడ్డి సిఫార్సుతో రూ.87 వేల ఆర్థిక సాయం మంజూరు**

**మోత్కులగూడలో లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు07:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామానికి చెందిన జెట్ట శంకరయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.87 వేల ఆర్థిక సాయం అందింది. శంకరయ్య తండ్రి జెట్ట మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.27 వేలతో పాటు మరో రూ.60 వేల చొప్పున మొత్తం రూ.87 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నరసింహులు, డిప్యూటీ సర్పంచ్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, వార్డు సభ్యులు జెట్ట నగేష్,లక్ష్మమ్మ హనుమంతు, శైలజ, శివకుమార్, లక్ష్మి, నర్సింలు, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పేద కుటుంబానికి సకాలంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కామ్రేడ్ ఏబూసి సాయిలు మృతి చాలా బాధాకరం

**- పైళ్ల ఆశయ్య సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** రామన్నపేట మండలంనీర్నెముల సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ఏభూషి సాయిలు కి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైల్ల ఆశయ్య సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంద్ కల్లూరి నాగేష్ నీర్నేముల మాజీ సర్పంచ్ ఏబూషి నరసింహ నీలా ఐలయ్య బండ జగన్మోహన్ రెడ్డి శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ మెట్టు శ్రవణ్ తదితరులు

# ఇంద్రపాలనగరం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

- **ప్రధాన కూడలిలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు**

**చేసిన గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వద్ద గత 10 సంవత్సరాలుగా హైమస్ట్ లైట్లు లేక పోవడం వలన గ్రామ ప్రజలు,బాటసారులు ఇబ్బంది పడుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని నూతనంగా హైమాస్ట్ లైట్లను బిగించి వాటిని ప్రారంభించినరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థి తల్లి బ్రెస్ట్ క్యాన్సర్ చికిత్సకు ఒకరోజు హాస్టల్ మెస్ బిల్ విరాళం




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 7:** ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని బాయ్స్ హాస్టల్స్ విద్యార్థులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఒక విద్యార్థి తల్లి బ్రెస్ట్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆమె వైద్య ఖర్చులకు తోడ్పాటుగా బాయ్స్ హాస్టల్స్‌లో ఒకరోజు మెస్ బిల్‌కు అయ్యే మొత్తాన్ని విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఉన్న సామాజిక బాధ్యత, మానవీయ విలువలను ప్రతిబింబించేదిగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో హాస్టల్ చీఫ్ వార్డెన్ కొర్రెముల శ్రీనివాస్ విశేష సహకారం అందించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సేవా కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలియజేసిన ఆయనను విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు, హాస్టల్ విద్యార్థులు మరియు అధ్యాపకులు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ నేత నాగరాజు కుటుంబాన్ని ఓదార్చిన ప్రముఖులు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు7:** వైఎస్సార్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు తండ్రి, దివంగత గోవిందు నాగభూషణం పెద్దకర్మ కార్యక్రమాన్ని కడప నగరంలోని 49వ డివిజన్ విజయదుర్గ కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం అత్యంత శ్రద్ధాసక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, పలు సామాజిక, రాజకీయ ప్రముఖులు తరలివచ్చి నాగభూషణం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు కే. సురేష్ బాబు, అనకాపల్లి మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు, కడప నగర మాజీ మేయర్ పాకా సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి తదితరులు పాల్గొన్నారు. దివంగతుడి చిత్రపటం వద్ద అంజలి ఘటించిన నేతలు, అనంతరం గోవిందు నాగరాజును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

**పెద్ద ఎత్తున హాజరైన బీసీ, వివిధ సంఘాల నేతలు**

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జున, మోతుకూరు సుబ్బరాయుడు, మధువర్ధన్ రెడ్డి, ఎల్లారెడ్డిలతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు బత్తల లింగమూర్తి, చేలో రవి, త్రివిక్రమ్, సీఆర్ఐ సునీల్, జయంత్ హాజరయ్యారు. అలాగే తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు సంగీనాథం ఆంజనేయులు, పల్లా నరసింహారావు తదితరులు పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు.

# 12లోపు 20 పంట కుంటలు 14లోపు గ్రామాభివృద్ధి ప్రణాళికలు

**తల్లాడలో పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ.. అధికారులకు కీలక ఆదేశాలు**




**తొలి అక్షరం/తల్లాడ, ఆగస్టు 7:** తల్లాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండలంలోని గ్రామ పంచాయతీల పనితీరును సమీక్షించి, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ విద్యాలత మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు పంట కుంటలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి పురోగతి నివేదికలను సమర్పించాలని సూచించారు. అలాగే, ఈ నెల 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. గ్రామాల అవసరాలను గుర్తించి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, హరితహారం, ఉపాధి హామీ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఏనుకూరు భాగ్యశ్రీ, ఏపీడీ చలపతి, కల్లూరు డీఎల్‌పీఓ విజయలక్ష్మి, అదనపు పీడీ శిరీష, తల్లాడ ఎంపీవో హరికృష్ణ, ఏనుకూరు జీవీఎస్ నారాయణ, ఎస్‌బీఎం డీపీఎం అనూప్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం....




**చేనేత కార్మికుల**

**కళానైపుణ్యం అమోఘం**

**బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్...**





**తొలి అక్షరం/కరీంనగర్ ఆగస్టు 07:** భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ 39వ డివిజన్ లోని చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు చేనేత మగ్గాన్ని నేసి, మగ్గం యొక్క పనితీరు తెలుసుకొని, చేనేత కార్మికుల అద్భుతమైన కళానైపుణ్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం , కోలగాని శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేనేత కార్మికుల కళానైపుణ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడానికి, చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు మార్కెటింగ్ కల్పించడం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆ దిశలోనే 2015 ఆగస్టు 7 తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారని గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విదేశీ వస్త్ర బహిష్కరణ, స్వదేశీ ఉద్యమంలో చేనేత కార్మికులు అందించిన సేవలు, వారి పాత్ర ఎంతో గొప్పవని కొనియాడారు, ఈ కార్యక్రమంలో భాగంగా చేనేత అధ్యక్షులు, డైరెక్టర్లు, సంఘ సభ్యులను ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల చంద్ర శేఖర్ తెళ్ళ రమేష్, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, సరస్వతి సత్యం, గుంజెటి మెతుకు సత్యం, శివన్న, అడిచర్ల రాజు, సతీష్, మునిందర్ లతో పాటు చేనేత సంఘ సభ్యులు, డైరెక్టర్లు బోగా భద్రయ్య, చంద్రయ్య, గుర్రం ఆంజనేయులు, శ్రీపతి వెంకటేశం, తుమ్మ రామస్వామి, ఆరకాల కనకయ్య. భారీ సంఖ్యలో మహిళలు, చేనేత సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.